ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది.

## మాదక ద్రవ్య బాధితులను రక్షించడమెలా? అసలు రక్షించగలమా?

ఖచ్చితంగా రక్షించగలం, కాపాడగలం వారిని తిరిగి మంచి దారిలోకి తెచ్చి దేశ పురోభివృద్ధికి పాటుపడే మంచి వ్యక్తుల్లాగా చేయగలం అంటున్నారు "ది కేరళ ఆయుర్వేదిక్ ఫిజియో థెరపి" నిర్వాహకులు.

ఈ సంస్థ సికింద్రాబాద్ పికెట్ ప్రాంతంలో ఉన్న సుబ్బారావు నగర్‌లో ఉంది. దీని స్థాపకులు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జోమీ జోసఫ్. ఇటువంటి తరహా సంస్థను అత్యంత ఆధునికంగా సర్వాంగుల తో రాష్ట్రంలో మొదటి సారిగా నెలకొల్పిన ఘనత వీరిదేనని చెప్పొచ్చు. ప్రారంభించిన నాటి నుండి శరవేగంతో పురోభివృద్ధి చెందుతున్న ఈ సంస్థ వివరాలను అందరికీ తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో సంస్థ అధినేత డాక్టర్ జోమీ జోసఫ్‌ను కలిసినప్పుడు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలిసాయి. వాటి సారాంశం ఇదిగో.

మాదక ద్రవ్యాలకు బానిసలైన యువతీయువకులను ముందు ఆ అలవాటు మానేలా చర్యలు తీసుకుని వారికి అనువైన పునరవాసం కల్పించి వారు అనుసరించాల్సిన సక్రమమైన మార్గాలను తెలియజేయాలి. ఇది చాలా సున్నితంగా ఓపికతో పరిష్కరించాల్సిన సమస్య. ఒక వ్యక్తి మాదక ద్రవ్యాలను పూర్తిగా మానివేయడం అతనికి పునర్జన్మ వంటిది. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువతీ యువకులు, వ్యక్తుల విషయంలో వారి వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ సహాయ, సహకారాలను అందించడం ఎంతో అవసరం. మాదక ద్రవ్యాల సమస్యను పరిష్కరించటంలో అనుభవం కల్గి నిష్ణాతులైన వ్యక్తుల మార్గ దర్శకత్వం తప్పనిసరిగా అవసరమౌతుంది. మాదక ద్రవ్యాల అలవాటు మాన్పించేందుకు ఆ వ్యక్తిలో ఆత్మ విశ్వాసం సడలని మనోనిబ్బరం, దృఢదీక్ష సంకల్పం ఉండేలా చూడాలి. అప్పుడే అతనిని మాదక ద్రవ్యాల బారి నుండి రక్షించి పునరావాసం కల్పించడం వీలవుతుంది. యువతీ యువకులను మంచి మార్గంలో పెట్టడానికి ఈ సంస్థ "వామనం" అనే చికిత్సను ఉపయోగించి అనేక మందిని మత్తు పదార్థాల చెర నుంచి తప్పిస్తూ, ఎంతగానో ప్రజాదరణ పొందుతున్నది.

అదే విధంగా వేదకాలం నాటి ఆయుర్వేద వైద్య విధానం క్షీణిస్తున్న తరుణంలో దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డ అనేక మంది రోగులను నయం చేయడంలో ఈ సంస్థ (సికింద్రాబాద్‌లోని ది కేరళ ఆయుర్వేదిక్ ఫిజియోథెరపి) ప్రజల మన్ననలను మిన్నగా పొందుతున్నది. కేరళకు చెందిన వైద్య నిపుణులు ప్రాచీన వనమూలికా ఔషధాలలో సకల రోగాలను నయం చేస్తున్నారు. విరేచనం, రక్తమోక్షం, దారవస్తి, వామనం, తలనొప్పిలాంటి సంబంధిత అన్ని రకాల వ్యాధులకు సైనసైటీస్ తదితర రోగాలతో బాధపడుతున్న రోగులను ఇట్టే నయం చేసి పంపుతున్నారు. కేరళలో వివిధ రకాలైన ఆయుర్వేద విశిష్టత కలిగిన మొక్కల ద్వారా అనేక రకాలైన రుగ్మతలను తమ ఆయుర్వేద సెంటర్‌లో నయం చేస్తున్నామని తెలిపారు.

ఇప్పటి వరకు నరాలకు ఇతరత్రా శరీర అవయవాలకు సంబంధించి వచ్చిన వ్యాధులకుగాను సినీ ప్రముఖులైన శ్రీమతి జమున, శ్రీ రావు గోపాలరావు, తదితరులకు చికిత్స చేసి వ్యాధి నిర్మూలనకు పాటుపడ్డామని సంస్థ అధినేత డాక్టర్ జోమీ జోసఫ్ తెలిపారు. ఇంకా ఈ సమస్యలపై ఎటువంటి సందేహాలు ఉన్నా సికింద్రాబాద్ పికెట్ సుబ్బారావునగర్‌లోఉన్న తమ సంస్థ అయిన "ది కేరళ ఆయుర్వేదిక్ ఫిజియోథెరపి" (ఫోన్ 822 479) ను సంప్రదించి తగిన సలహాలను పొందవచ్చునని డాక్టర్ జోమీజోసఫ్ తెలిపారు.

— ఎ.ఎస్. కె. చక్రవర్తి.



## బాబా కథలు

## స్వాభిమానం

ఒక ఊరిలో ఓ గృహస్థుడు తన ఇంటి ఆవరణలో చక్కని పూలతోటను పెంచి ఎంతో మురిసిపోయేవాడు. ఒకనాడు పూలతోటలోనికి ఒక ఆవుదూడ ప్రవేశించి మొక్కలను తినడం ప్రారంభించింది. అంతలో గృహస్థుడు దానిని గమనించి, దూడను బాగా కొట్టాడు. ప్రాణప్రదంగా పెంచుకున్న తోటను నాశనం చేస్తుంటే భరించలేకపోయాడు. అతను కొట్టిన దెబ్బలకు ఆవుదూడ మరణించినది. ఆ గృహస్థుడు దాని కాలం తీరిపోయింది. అంతేకాని తన తప్పేం లేదు అని ఊరుకున్నాడు. తాను కొట్టిన దెబ్బలకు చనిపోయిందని బాధపడలేదు. గోహత్య చేసినందుకు చింతించలేదు. హాయిగా ఇంట్లోకెళ్ళిపోయాడు.

ఆ సమయంలో ఓ వృద్ధుడు అతని తోటలో ప్రవేశించి— "ఆహా ఎంత చక్కని తోట! ఈ తోటను ఎవరు ఇంత చక్కగా, ఇంత శ్రద్ధగా పెంచారు?" అని గట్టిగా అరిచాడు. ఆ మాటలను ఇంటిలోని గృహస్థుడు విని గబగబా బయటకు వచ్చి గొంతెత్తి "నేనేనండి నేనే" అన్నాడు. అప్పుడు ఆ వృద్ధుడు "ఓహో— ఆవుదూడ చచ్చిపోవటానికి కారణం దానికి కాలం చెల్లిందా? ఈ తోట ఇంత గొప్పగా పెరగటానికి కారణం నీవా? ఇది నీకు న్యాయంగా ఉన్నదా? రెండింటికి కారణం ఒకటే అయి వుండాలి. ఈ రెండు పనులకు కారణం భగవంతుడై వుండాలి. లేదా నీవైనా కారణం అయి వుండాలి" అన్నాడు. ఆ మాట విన్న గృహస్థుడు ఏమి మాట్లాడలేకపోయాడు. తన తప్పును తెలుసుకుని తన అహంకారమును పోగొట్టమని ఆ వృద్ధుడి కాళ్ళపై పడ్డాడు.

ఒక కర్మను చేసినప్పుడు దాని ఫలితమును భరించాలి. కీర్తి తెచ్చి పెట్టిన కర్మలకు తాను కారకులమని అపకీర్తి తెచ్చిపెట్టే కర్మలకు వేరొకరు కారకులనీ భావించకూడదని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సెలవిస్తారు.

(భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికి చిన్నకథే. ఆ చిన్న కథలో ఎన్నో అర్థాలు ఎన్నెన్నో భావార్థాలు, గూఢార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటిని ఆస్వాదించి ఆనందించండి. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యోపన్యాసాల నుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మి గారి చిన్నకథ ఆధారముతో— మహర్షి.)

— మహర్షి